## గిరిజన సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

ఖిల్లాఘణపురం, మే 5 : మండల కేంద్రంలోని బాదం సరోజినిదేవి ఫంక్షన్‌హాల్‌లో సోమవారం నిర్వహించే గిరిజన ఆత్మీయ సమ్మేళనం, కార్నర్ మీటింగ్‌ను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గిరిజన నేతలకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాళ్లకృష్ణయ్య పిలుపునిచ్చారు. ఈ సమ్మేళనానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు. గిరిజన సమావేశం అనంతరం ర్యాలీగా బస్టాండ్ చౌరస్తాకు వెళ్లి కార్నర్ మీటింగ్ జరుగనున్నట్లు తెలిపారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా ఈ సమావేశం, కార్నర్ మీటింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాయకులు , కార్యకర్తలు, గిరిజన నేతలు, గిరిజనులు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## పొరపాట్లకు అవకాశం ఇవ్వొద్దు



ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్

వనపర్తి, మే 5 : ఎన్నికల్లో కీలకమైన ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు ఆవకాశం ఇవ్వద్దని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ పేర్కొన్నారు. ఆదివారం చిట్యాల వ్యవసాయ మార్కెట్‌యార్డు గోదాంలో స హాయ రిటర్నింగ్ అధికారి ఎం.నగేశ్ పర్యవేక్షణలో రాజకీయ పార్టీల ప్రతినిధుల స మక్షంలో సెక్టార్‌అధికారులు ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియనుజాగ్రత్త లు పాటిస్తూ పూర్తి చేయాలని సూచించారు. మాక్‌పోలింగ్ నిర్వహించి పోలింగ్‌డే కోసం ఈవీఎంలను సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, సె క్టార్ అధికారులు, రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీజేపీలను నమ్మొద్దు

- విద్యావంతుడైన ఆర్ఎస్‌పీని గెలిపించాలి
- మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి
- జోష్‌లో గులాబీనేతలు

వనపర్తి, మే 5 : రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణను దోచుకోవడానికి గుంట నక్కల్లా కాచుకొని ఉన్నాయి, అందుకే వాటిని ఎట్టి పరిస్థితుల్లో నమ్మొద్దని, ఇప్పటికే ఒకగుంటనక్క చొరబడి 5నెలల్లోనే రాష్ట్రాన్ని దోచుకొనే కుట్రలు చేస్తుందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని సవాయిగూడెం, చందాపూర్ గ్రామాల్లో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా ప్రచా రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గారడి మాటలతో ప్రజలను ఇప్పటికే మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ, మరోసారి పార్లమెంట్ ఎన్నికల్లో మోసం చేయడానికి వస్తున్నారని, అటువంటి వారితో జాగ్రత్తగా ఉండాలన్నారు. అలాగే మతం పేరు చెప్పి మాయ మాటలతో ప్రజలను మభ్యపెట్టడానికి బీజేపీ ప్రయత్నిస్తున్నదని వారితో దేశానికి ప్రమాదం పొంచి ఉం దన్నారు. రాష్ట్రంలో ఈ రెండు పార్టీలు బీఆర్ఎస్‌ను ప్రజల నుంచి దూరం చేసి దోచుకోవాలని చూస్తున్నాయని, వాటికి కర్రుకాల్చి వాత పెట్టేందుకు కేసీఆర్ ఉన్నారని, అందుకే గతంలో జరిగిన పొరపాటు పార్లమెంట్ ఎన్నికల్లో జరగకుండా కారుగుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో ప్రవీణ్‌కుమార్ గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తనతో ఉంటూ పదవులు, ఆస్తులు సంపాదించుకొని కొంత మంది నాయకులు అధికారం మారిన వెంటనే పార్టీలు మారారని అటువంటి వారితో జాగ్రత్తగా ఉండాలని, మేము ఎప్పుడూ వనపర్తి ని యోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, మండల అధ్యక్షుడు మాణిక్యం, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



చందాపూర్‌లో ప్రచారంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

### మాట తప్పిన కాంగ్రెస్

పెబ్బేరు, మే 5 : మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మాట తప్పి ప్రజలను మోసం చేసిందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి పెబ్బేరు మండలం గుమ్మడం, కొత్తసూగూరులో జరిగిన ఎన్నికల ప్రచార సభల్లో ఆయన మాట్లాడారు. అధికారాన్ని చేజిక్కించుకొనేందుకు గ్యారెంటీల పేరుతో మభ్యపెట్టి ఇప్పుడు మాట దాటవేస్తున్నదని ఆయన ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా నీట్ పరీక్ష



విద్యార్థులను తనిఖీ చేస్తున్న సిబ్బంది

కొత్తకోట, మే 5 : నీట్ పరీక్షను పట్టణంలో ప్రశాంతంగా నిర్వహించారు. ఆదివారం పట్టణంలోని కొత్తకోట పీపుల్స్ స్కూల్‌లో 408మంది విద్యార్థులు పరీక్ష రాసేందుకు కేటాయించగా 13మంది గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రానికి 11గంటల నుంచి అనుమతించగా 2నుంచి 5గంటల వరకు పరీక్ష నిర్వహించారు. విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీచేసి ప రీక్షా కేంద్రంలోకి అనుమతించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా 144 సెక్షన్ విధించినట్లు ఎస్సై మంజునాథ్‌రెడ్డి తెలిపారు.

**వడ్డేపల్లిలో..**

వడ్డేపల్లి, మే 5 : శాంతినగర్‌లోని రాఘవేంద్ర హైస్కూల్ సెంటర్‌లో నీట్ పరీక్షకు విద్యార్థులు సరైన సమయానికి హాజరయ్యారు. ధృవపత్రాలు, నిబంధనలు పాటిస్తూ పరీక్షా కేంద్రాని కి చేరుకున్న విద్యార్థులు కేటాయించిన హాల్స్‌లో ప్రశాంతంగా పరీక్షను వ్రాశారు. ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు.



దుప్పల్లిలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

## కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు తప్పవు

- మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

మదనాపురం, మే 5 : కాంగ్రెస్‌కు ఓటేస్తే ప్రజలకు కష్టాలు తప్పవని దేవరకద్ర మాజీ ఎ మ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం దంతనూరు, కొన్నూరు, దుప్పల్లి, అజ్జకొల్లు, తిర్మలాయపల్లి, మదనాపురంలో మాజీ ఎమ్మెల్యే ఆల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే మోసమన్నారు. దేవుళ్లపై ప్రమాణాలతో రోజుకో అబద్ధం చె ప్తున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో కరెంట్ కష్టాలు మళ్లీ మొ దలయ్యాయన్నారు. పదేండ్ల కాలంలో కేసీఆర్ కష్టపడి నిర్మించిన 5 నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ ఆగం చే సిందని మాజీ ఎమ్మెల్యే దుయ్యబట్టారు. కారుగుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి ని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కృష్ణయ్య, జయంతి, శ్రావణ్‌కుమార్‌రెడ్డి, వెంకట్రాములు, వైస్ఎంపీపీ యాదమ్మ, బాలమణెమ్మ, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు యాదగిరి పాల్గొన్నారు.

**Form C-1**

**(For Candidate publish in Newspapers, TV.)**

Declaration about criminal cases.

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil ) No. 536 of 2011 (Public interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **Dr.PRAVEEN KUMAR REPALLE SIVA, Son of Late B.R.SAVARANNA aged 57 Years, resident of H.No.1-61, Santhosh Nagar, Aalampur, Jogulamba Gadwal District, Telangana- 509152**

Name of political party : **BHARAT RASHTRA SAMITHI (BRS)**

(Independent candidates should write " Independent" here)

Name of election : **General Elections to House of People - 2024.**

Name of Constituency :**12-NAGARKURNOOL (SC) Parliamentary Constituency, TELAGNANA**

I, **Dr.PRAVEEN KUMAR REPALLE SIVA** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

| Sl No. | Name of Court | Case No. and Dated | Status of Case(s) | Section (s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1) | Not Applicable | FIR No.90/2023, Bejjur Police Station, Kumarambheem Asifabad District | Case is under investi-gation. | U/s.188 of IPC. It is alleged that, conducted public meeting at munjampally village and violated model code of conduct. |
| 2) | Not Applicable | FIR No.221/2023, KagaznagarTown Police Station, Kumarambheem Asifabad District. | Case is under investi-gation. | U/s.188 of IPC r/w 7 RIA. It is alleged that entered into Mehraj Mosque and conducted meeting and violation of model code of conduct. |
| 3) | Not Applicable | FIR No.234/2023, KagaznagarTown Police Station, Kumarambheem Asifabad District. | Case is under investi-gation. | U/s.395, 307, 427, 171-F, r/w 34 of IPC. It is alleged that, stopped vehicle of the complainant and damaged vehicle, snatched 25,000/- and attempted to kill. |
| 4) | Not Applicable | FIR No.348/2023, Suryapet TN Police Station, Suryapet District. | Case is under investi-gation. | U/s.143, 341, 188, r/w 149 of IPC. It is alleged that, being a member of an unlawful assem-bly,conducted rally with BSP party flags beyond the permitted route. |
| 5) | Not Applicable | FIR No.144/2021, Karimnagar III Town Police Station, Karimnagar District. | Case is under investi-gation. | U/s.153-A, 295-A, 298, r/w 34 of IPC. It is alleged that promoting enmity between different groups on ground of religion, race, place of birth, residence, language etc., and doing acts prejudicial to main-tenance of harmony. |

(B) Details about cases of conviction for criminal offences

| Sl No. | Name of Court & date(s) of order(s) | Description of offences(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1 | -Not Applicable- | -Not Applicable- | -Not Applicable- |
| 2 | -Not Applicable- | -Not Applicable- | -Not Applicable- |
| 3 | -Not Applicable- | -Not Applicable- | -Not Applicable- |

Sd/-

**Dr.PRAVEEN KUMAR REPALLE SIVA**

## ఆర్ఎస్‌పీని భారీమెజార్టీతో గెలిపిద్దాం

ఆత్మకూరు, మే 5 : ఎన్నికల్లో ఇచ్చిన హా మీలు అమలు చేయడం లో విఫలమైన కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలని బీర్ఎస్ మండల అ ధ్యక్షుడు రవి కుమార్‌యాదవ్ అన్నారు. వివిధ గ్రామాల్లో ఆదివారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాసులు, వైస్ఎంపీపీ కోటేశ్వర్, జెడ్పీటీసీ శివరంజని పాల్గొన్నారు.

**కొనసాగుతున్న ప్రచారం..**

పెబ్బేరు, మే 5 : పెబ్బేరు మండలంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం కొనసాగుతున్నది. ఆదివారం బీఆర్ఎస్‌నాయకులు సాయినాథ్, ఎల్లయ్య, సాయిరెడ్డి పలు వార్డుల్లో పర్యటించి కారు గుర్తుకు ఓటెయ్యాలని కోరారు.

**మోసపూరిత హామీలను నమ్మొద్దు**

కొత్తకోట, మే 5 : కాంగ్రెస్ మోసపూరిత హా మీలను నమ్మి ఓటు వేయవద్దని జెడ్పీవైస్ చై ర్మన్ వామన్‌గౌడ్ సూచించారు. మండలంలో ని మిరాసిపల్లిలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాం గ్రెస్ అధికారంలోకి వచ్చాక ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, నాగన్నసాగర్, రవీందర్‌రెడ్డి, తిరుపతయ్య పాల్గొన్నారు.

**ఆర్ఎస్‌పీని భారీమెజార్టీతో గెలిపిద్దాం**

ఖిల్లాఘణపురం, మే 5 : నాగర్‌కర్నూల్ ఎంపీ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని బీ ఆర్ఎస్ నాయకులు అన్నారు. మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీలో గ్రామ అధ్యక్షుడు బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాళ్లకృష్ణయ్య, జెడ్పీటీసీ సామ్య నాయక్, పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం**

పెద్దమందడి, మే 5 : ఎంపీఅభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా ఆదివారం మండల కేంద్రంతో పాటు ఆయాగ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సేనాపతి, కురుమూర్తి ఉన్నారు.

**నేటినుంచి బీఆర్ఎస్ విస్తృత ప్రచారం**

అమరచింత, మే 5 : మండలంలోని వివిధ గ్రామాల్లో విస్తృత్తంగా ప్రచారం చేపడతామని మాజీ జెడ్పీటీసీ రాజేందర్‌సింగ్, ఆత్మకూర్ మార్కెట్ కమిటీ మాజీచైర్మన్ ఎస్ఏ రాజు వెల్లడించారు. బీఆర్ఎస్ నాయకులు రాజు, సుధాకార్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

**గులాబీ నేతల ఇంటింటి ప్రచారం**

గోపాల్‌పేట, మే 5 : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్‌పీని గెలిపించాలని ఆదివారం ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్ర చారం నిర్వహించారు. మండలకేంద్రంలోని ఈదమ్మగడ్డలో కరపత్రాలు పట్టుకొని ప్రచారం చేశారు. కార్యక్రమంలో మణ్యంనాయక్, కోఆప్షన్ సభ్యులు ఎండీ మతీన్, గోపాల్, ఈశ్వర్ పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ గెలుపుకోసం పూజలు**

మల్దకల్, మే 5 : నాగర్‌కర్నూల్ ఎంపీ బీఆర్ఎస్ అభ్యర్థి ప్రవీణకుమార్ గెలుపుకోసం మల్దకల్‌లోని స్వయంభూ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం కార్యకర్తలు ప్రత్యక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆశీస్సులు అందజేశారు.



మిరాసిపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్


## ఓటుహక్కు వినియోగించుకున్న దివ్యాంగులు

కొత్తకోట, మే 5 : పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు జిల్లా వ్యాప్తంగా 146మంది దివ్యాంగులు హోం ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి బీమాప్రభాకర్‌శెట్టి తెలిపారు. ఆదివారం మండలంలో 11మంది దివ్యాంగులు ఓటుహక్కును వినియోగించుకున్నట్లు ఆయన తెలిపారు. కనిమెట్ట గ్రామంలో దివ్యాంగుడు వాకిటి వెంకట్‌రాములు ఇంటి వద్దకే వెళ్లి ఎన్నికల అధికారులు ఓటు వేయించుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ హోం ఓటింగ్ విధానం పెట్టడంపై వారు హర్షం వ్యక్తం చేశారు.



కనిమెట్టలో ఓటు హక్కును వినియోగించుకుంటున్న దివ్యాంగుడు వెంకట్రాములు

## అ'పూర్వ' సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న 1991-92 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు

వీపనగండ్ల, మే 5 : మండలంలోని తూంకుంట గ్రామానికి చెందిన 1991-92 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. నాటి గురువులు నారాయణరెడ్డి, బాలకృష్ణ, రాజు, కాంతారెడ్డి, ధర్మారెడ్డి, గాల్‌రెడ్డి, మాధవ రెడ్డి, వెంకట్‌రెడ్డి, నర్సింహారెడ్డి, లోకనాథం, గాలయ్యలను ఘనంగా సన్మానించారు. గురువుల సేవలను పూర్వ విద్యార్థులు స్మరించుకున్నారు. అకాల మృతి చెందిన సహ విద్యార్థులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కు టుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాగా వారి పిల్లల విద్యాభ్యాసానికి రూ.90వేల ఆర్థికసాయం అందజేసి విద్యానిధి ఏర్పాటు చేశారు.

## జోగుళాంబ సన్నిధిలో అదనపు కలెక్టర్

అలంపూర్, మే 5 : జోగుళాంబ, బాల బ్రహ్మేశ్వరస్వామి ఆలయాలను అదన పు కలెక్టర్ వెంకటేశ్వర్లు దర్శించుకున్నా రు. ఆదివారం అదనపు కలెక్టర్ పట్టణంలోని దక్షిణకాశీగా ప్రసిద్ధిగాంచిన జోగుళాంబ, బాల బ్రహ్మేశ్వరస్వామిలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## వ్యక్తి ఆత్మహత్య

గోపాల్‌పేట, మే 5 : ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన రేవల్లి మండల కేంద్రంలో చోటు చేసుకున్నది. ఎస్సై తిరుపతి రెడ్డి కథనం మేరకు.. మండల కేంద్రానికి చెందిన గంగపురి చిలికేశ్వరం (62) కుటుంబంతో కలిసి హైదరాబాద్‌లో ఉంటూ కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. చిలికేశ్వరం మద్యానికి బానిస కాగా ఆరోగ్యం చెడిపోతుందని కుటుంబ సభ్యులు ఎంత చెప్పినా వినకపోవడంతో అతడిని మందలించారు. దీంతో ఇంట్లో ఎవరికీ చెప్పకుండా రేవల్లికి వచ్చిన అతను మద్యం మత్తులో ఆదివారం తెల్లవారు జామున తన పొలంలో చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి కుమారుడు బాలరాజు ఫిర్యాదు మేరకు చేసు నమోదు చేసిన పోలీసులు ఘటనా స్థలంలో పంచనామా నిర్వహించి, మృతదేహాన్ని రేవల్లి దవాఖానలో పోస్టుమార్టం చేయించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

## బీజేపీకి సంపూర్ణ మద్దతు

గద్వాల అర్బన్, మే 5 : నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భరత్‌ప్రసాద్‌కు నడిగడ్డ హక్కుల పోరాట సమితి తరపున సంపూర్ణ మద్దతు ఇవ్వనున్నట్లు నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్‌కుమార్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.

## సభ విజయవంతం చేయాలి

ఖిల్లాఘణపురం, మే 5 : సోమవారం జిల్లా కేంద్రంలోని రాజనగర్ రోడ్డులో లక్ష్మీకృష్ణ గార్డెన్‌లో నిర్వహించినున్న మాదిగల అత్మగౌరవ సభను విజయవంతం చేయాలని దళిత నాయకుడు సురేశ్ పిలుపునిచ్చారు. ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశానికి ఆర్ఎస్పీ హాజరుకానున్నారని తెలిపారు.

## మతోన్మాద బీజేపీని ఓడించాలి


చిన్నంబావి, మే 5: కార్మిక వ్యతిరేక, మతోన్మాద బీజేపీని ఓడించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు అన్నారు. మండల కేంద్రంలోని సీపీఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎం.వెంకటేష్ అధ్యక్షతన ఆదివారం విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పదేండ్ల నుంచి కేంద్రం కార్మిక, కర్షకులకు వ్యతిరేకంగా నూతన చట్టాలను తేస్తూ, ఉన్న చట్టాలను తీసివేస్తూ కార్మిక, కర్షకుల హక్కులను హరింపజేస్తున్నారన్నారు.

## బీజేపీతో రాజ్యాంగానికి ముప్పు

వనపర్తి, మే 5 : బీజేపీతో రాజ్యాంగానికి ముప్పు పొంచి ఉందని సీపీఐ పట్టణ కార్యదర్శి రమేశ్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కార్యాలయంలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇండియాను హిందూ దేశంగా మార్చాలని భావిస్తుందన్నారు. హిందూ, ముస్లింల మధ్య మత విద్వేషం రెచ్చగొడుతుందన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి 400ఎంపీ స్థానాలు ఇస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.కార్యక్రమంలో సీపీఐ నాయకులు కుర్మయ్య, నరేశ్ పాల్గొన్నారు.

## గట్టు పెద్దచెరువులో దవాఖాన వేస్టేజీ

గట్టు, మే 5 : మండల కేంద్రంలోని పెద్ద చెరువు కాల్వలోకి దవాఖానకు సంబంధించిన వేస్టేజీ వేయడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశాలు ఉన్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. కాల్వల్లో వేసిన వేస్టేజీ మొత్తం వచ్చే వానకాలంలో వర్షాలకు కాల్వల్లోని వేస్టేజీ మొత్తం చెరువుల్లోకి కొట్టుకుపోతుందన్నారు. చెరువు నీళ్లు పంటలకు వదలడంతో రైతులు చాలా ఇబ్బందులు పడుతారన్నారు. వేస్తేజీని కాల్వల్లో వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



గట్టు చెరువు కాల్వల్లో వేస్టేజీ వేసిన దృశ్యం

## రోడ్లు నిర్మానుష్యం



జన సంచారం లేని పెబ్బేరు పట్టణంలోని ప్రధాన రోడ్డు

పెబ్బేరు, మే 5 : భానుడి భగభగకు జనం బెంబేలెత్తిపోతున్నారు. మునుపెన్నడూ లేని విధంగా సూర్యుడు నిప్పులు కక్కుతుండటంతో ప్రజల బాధలు వర్ణనాతీతం. ఉదయం 9 గంటల నుంచే ఎండలు మండుతుండటంతో జ నం బయటికి వచ్చేందుకు భయపడుతున్నా రు. ఇక మధ్యాహ్నం వేళ అయితే సూర్య ప్రతా పం చెప్పనక్కరలేదు. కాగా అక్కడక్కడ విద్యుత్ అంతరాయం కలిగింది. రోడ్డుమీద జన సంచా రం కనిపించడం లేదు. వాహనాలు సైతం తిరగడం లేదు. సాయంత్రం 5గంటల వరకు ఊపిరి తీయలేని ఉక్కపోతతో ప్రజలు అల్లాడి పోతున్నారు. జనం తిరుగాడక పెబ్బేరు పట్టణంలోని ప్రధాన రోడ్లు సైతం బోసిపోయి కనిపిస్తున్నాయి.